# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 198 ఆదివారం 09-06-2024 పేజీలు : 5



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ఆ నేతకు గెలుపు ఒక వరం..
# అయితే సొంత జిల్లాలో ఓటమి కలవరం..

**హైదరాబాద్ : సాధారణంగా సీఎం సొంత జిల్లాలో ఏ ఎన్నిక జరిగిన రాష్ట్రం మొత్తం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. అందులోనూ పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలైతే ఎలాగైన గెలవాలని సర్వశక్తులు ఒడ్డుతాయి. అయినప్పటికీ అధికారంలో ఉండడం, సీఎం సొంత జిల్లా సెంటిమెంట్‌తో ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారు. కానీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీన్ తారుమారవుతోంది. వరుస ఎన్నికల ఓటములు సీఎం రేవంత్ రెడ్డికి నిద్రలేకుండా చేస్తున్నాయి. పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఎంత కృషి చేసిన ఫలితం మాత్రం కిందమీద అవుతోంది. సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డికి వరుసగా షాక్‌లు తప్పడం లేదు. మొన్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, నేడు మహబూబ్‌నగర్ ఎంపీ ఎన్నికల ఫలితం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సొంతగడ్డపై వ్యతిరేక పవనాలు సీఎం రేవంత్ రెడ్డిని తలెత్తుకోలేకుండా చేస్తున్నాయని టాక్ నడుస్తోంది. మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా.. పార్టీ బలంగా కనిపిస్తున్నా ఓటములు తప్పడం లేదని పార్టీ శ్రేణుల్లో ఆవేదన వ్యక్తం అవుతోంది.**

అసలు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏం జరుగుతోంది? కాంగ్రెస్ పార్టీలో ఈ అంశంపైనే హాట్‌గా చర్చ నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత గడ్డపై జరిగిన రెండు వరుస ఎన్నికల్లో పార్టీ ఓటమి ఆందోళనకు గురిచేస్తోంది. అటూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బైపోల్, ఇటు పార్లమెంట్ ఎన్నిక రెండింటిలో ఓటమితో మొత్తం క్యాడర్ డీలా పడిపోయింది. స్వయంగా సీఎం రెవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినా వ్యతిరేక ఫలితం రావడంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత, పార్లమెంట్ ఎన్నికల ముందు జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు ఘోర ఓటమి తప్పలేదు. బలం లేకున్నప్పటికీ బరిలోకి దిగి 200 ఓట్లతో గెలుస్తామని కామెంట్స్ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఫలితం మాత్రం షాక్ ఇచ్చింది. 109ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలిచి సీఎం అంచనాలను తారుమారు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి మనిషిగా పార్టీలో చేరిన పారిశ్రామికవేత్త జీవన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక టికెట్ కేటాయించారు. అయితే రాష్ట్రంలో అధికారంలోకి రావడం, జిల్లాలో 14మంది ఎమ్మెల్యేల్లో 12కాంగ్రెస్‌కు చెందిన వారే ఉండడం, ఓటమితో బీఆర్ఎస్ శ్రేణులు డీలా పడిపోయాయని ఇక విజయం నల్లేరుమీద నడకే అనుకున్నారు అంతా. స్థానిక సంస్థల్లో పార్టీకి బలం లేకపోవడంతో చేరికలు, క్రాస్ ఓటింగ్ పైనే హస్తం నాయకత్వం ఆధారపడింది. ఈ తరుణంలో ఎన్నికను సవాల్‌గా తీసుకొని.. ఎలాగైన సరే మన్నే జీవన్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. విడతల వారీగా సమీక్షలు సైతం జరిపారు. కానీ ఎండ్ ఆఫ్ ది పోలింగ్ రిజల్ట్ మాత్రం నెగటివ్‌గా వచ్చింది. ఇక మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని అత్యంత కీలకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో పర్యటించనన్ని సార్లు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి ముందు, వెనక అన్ని తానై మద్దతు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని స్థానాల్లో ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు చెందిన వారే ఉండడం వారితో నిత్యం సమీక్షలు నిర్వహించారు. దాదాపుగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారానికి హాజరయ్యారు. నేతలు, కార్యకర్తలతో నేరుగా సంప్రదింపులు చేసినప్పటికీ తుదిఫలితంలో ఎలాంటి మార్పు లేకుండా పోయింది. మొత్తం ఏడు నియోజకవర్గాల్లో కేవలం మూడు నియోజకవర్గాల నుంచి మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థికి మెజారిటీ రావడం సీఎం రేవంత్ రెడ్డిని కలవరపెడుతోంది. ఓడితే సీఎం కుర్చీకే ప్రమాదం, పాలమూరు అభివృద్ధికే ఆటంకం అని సెంటిమెంట్ రాజేసిన పోలింగ్ రోజున ఎలాంటి పాజిటివ్ వైబ్రేషన్ రాలేదు. ఏది ఏమైనా చివరకు సొంత అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న ఎంపీ




స్థానాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోల్పోవాల్సి వచ్చింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తొలిఎన్నిక, అందులో సొంతజిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ బైపోల్, అనంతరం ఎంపీ ఎన్నిక రెండింటిలో పరాజయం సీఎం రేవంత్ రెడ్డిని కలవలరపెడుతోందట. ఓ పక్క మిగిలిన జిల్లాల్లో అభ్యర్థులు భారీ మెజారీటితో విజయాన్ని కైవసం చేసుకుంటే సీఎం సొంత జిల్లాలో దారుణ ఓటములు పార్టీ పరువు తీస్తున్నాయని నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# అస్తమించిన ఉషాకిరణం..

## ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు కన్నుమూత..





**హైదరాబాద్:** ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. మూడు రోజుల క్రితం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయన్ని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలు చేసిన వైద్యులు స్టంట్ వేయాలని సూచించారు. వైద్యులు చెప్పినట్టుగా స్టంట్ వేసిన తర్వాత ఆయన పరిస్థితి కాస్త క్రిటికల్ అయింది. రెండు రోజుగా తీవ్ర అస్వస్థతతో వెంటిలేటర్ పై వైద్య చికిత్స పొందుతూనే ఆయన తుది శ్వాస విడిచారు. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటల 50 నిమిషాలకు ఆయన కన్నుమూశారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నారు. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. మూడు రోజుల క్రితం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయన్ని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలు చేసిన వైద్యులు స్టంట్ వేయాలని సూచించారు. వైద్యులు చెప్పినట్టుగా స్టంట్ వేసిన తర్వాత ఆయన పరిస్థితి కాస్త క్రిటికల్ అయింది. రెండు రోజుగా తీవ్ర అస్వస్థతతో వెంటిలేటర్ పై వైద్య చికిత్స పొందుతూనే ఆయన తుది శ్వాస విడిచారు. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటల 50 నిమిషాలకు ఆయన

మిగతా 2లో

# సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ -ఆశావాహుల్లో హుషార్



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ పీఠాన్ని అధిరోహించిన తర్వాత మూడు నెలలకే ఎన్నికల కోడ్ రావడంతో ఇటు మంత్రివర్గ విస్తరణ, అటు నామినేట్ పదవుల పంపకం జరగలేదు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రేవంత్ పాలనపై కేంద్రీకరించారు. ఇందులో భాగంగా సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ప్రక్షాళనకు దృష్టి సారించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా నిరూపించుకోవలంటే పార్టీలో కూడా ప్రక్షాళన జరగాలి. ఇప్పటికే కొంత మంది సీనియర్లు మంత్రి పదవులు, పీసీసీ అధ్యక్ష పదవి, నామినేట్ పదవుల కోసం అధిష్ఠానం వద్ద పైరవీలు చేస్తున్నారు. అలాగే ఎన్నికల సమయంలో కూడా కొందరికి పదవులు ఇస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రేవంత్ ఒక జాబితా రెడీ చేసుకోగా.. అధిష్ఠానం వద్ద కూడా మరో జాబితా ఉందని తెలుస్తోంది. దీనిపై హై కమాండ్ సూచన మేరకు ఎవరెవరికి మంత్రి పదవులు, పార్టీ పదవులు, కార్పొరేట్ పదవులు ఇవ్వాలో నిర్ణయించనున్నారు.తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం, తాజా రాజకీయ పరిణామాలు, ఇంతర అంశాలపై అధిష్ఠానంతో చర్చిస్తారు. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే సోనియాతో భేటీ అవుతారు. అలాగే కాంగ్రెస్


# లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ... సీడబ్ల్యూసీ తీర్మానం

- త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రాహుల్ గాంధీ చెప్పినట్లు వెల్లడించిన కాంగ్రెస్ వర్గాలు
- రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉండాలని తామంతా కోరుకుంటున్నామని వెల్లడి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కృషిని కొనియాడిన సీడబ్ల్యూసీ



**ఢిల్లీ:** లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీని ఎన్నుకునేందుకు సీడబ్ల్యూసీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ అంగీకరించే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.ఈరోజు ఢిల్లీలో సీడబ్ల్యూసీ విస్తృత సమావేశం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మనీశ్ తివారీ, డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది.సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉండాలని తామంతా కోరుకుంటున్నామన్నారు. ఇది వర్కింగ్ కమిటీ అభ్యర్థన అన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కృషిని కూడా సీడబ్ల్యూసీ కొనియాడినట్లు చెప్పారు.

# ఉక్రెయిన్ యుద్ధం గెలవడానికి అణ్వాయుధాలు అక్కర్లేదు: రష్యా అధ్యక్షుడు పుతిన్



- ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉందని భావించడం లేదన్న రష్యా అధినేత
- దేశ సార్వభౌమాధికారానికి ముప్పు ఏర్పడినప్పుడే వాడతామని స్పష్టం
- అణ్వాయుధాలపై పశ్చిమ దేశాలు కలవరం చెందుతున్న వేళ పుతిన్ కీలక వ్యాఖ్యలు

**రష్యా:** ఉక్రెయిన్‌లో యుద్ధం గెలవడానికి అణ్వాయుధాల నుపయోగించాల్సిన అవసరం లేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. దేశ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు ఏర్పడే అసాధారణ సందర్భంలో మాత్రమే అణ్వాయుధాలను ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి వచ్చిందని తాను భావించడంలేదని, అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదని పుతిన్ పేర్కొన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్ ప్లీనరీ సెషన్‌లో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌పై గెలుపు కోసం పశ్చిమ దేశాలపై అణ్వాయుధాలను ఎక్కుపెట్టాల్సిందేనా అని రష్యాకు చెందిన ప్రముఖ విశ్లేషకుడు సెర్గీ కరగానోవ్ ప్రశ్నించగా పుతిన్ ఈ సమాధానం ఇచ్చారు. రష్యా అణుయుద్ధాన్ని కోరుకోవడం లేదనే విషయం పుతిన్ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోందని, ఈ మేరకు సంకేతాలు ఇచ్చినట్టు అయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా రష్యా తనను తాను రక్షించుకోవడానికి అవసరమైతే అణ్వాయుధాలను ఉపయోగిస్తుందని పుతిన్ పదేపదే చెప్పడంతో పాశ్చాత్య దేశాలు ఆందోళన చెందిన విషయం తెలిసిందే. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్ మరో ఘోర యుద్ధం ముప్పు పొంచి ఉందని కలవరం చెందిన విషయం తెలిసిందే.

# చేపమందు ప్రసాదం పంపిణీ .. నాంపల్లిలో పోటెత్తిన జనం



2లో

# అస్తమించిన ఉషాకిరణం..





కన్నుమూశారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నారు.ప్రస్తుతం రామోజీరావు వయస్సు 88 ఏళ్లు. వ్యాపార దిగ్గజంగా ఆయనకు గొప్ప పేరుంది. మీడియాతో పాటు అనేక వ్యాపారాల్లో రాటుదేలారు రామోజీరావు. ఈనాడు సంస్థలు, మార్గదర్శి చిట్‌ఫండ్స్, ప్రియా ఫుడ్స్ వంటి వ్యాపారాలు నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అంతేగాక రామోజీ ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్, సినీ పరిశ్రమ అభివృద్ధిలో భాగమయ్యారు రామోజీరావు.రామోజీరావు చిన్న రైతు కుటుంబంలో 1936 నవంబర్ 16న జన్మించారు. వెంకటసుబ్బారావు, వెంకటసుబ్బమ్మల పుత్రవాత్సల్యమే రామోజీరావు. చిన్నతనం నుంచే ఆయనకు సాహిత్యంపట్ల అభిరుచి అబ్బింది. ఇంట్లో తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ గుడివాడలో బీఎస్సీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తనకు తెలిసిన పరిచయస్తులతో అడ్వర్టైజింగ్ రంగంపై దృష్టిపెట్టారు. ఆ తరువాత ఢిల్లీలోని ఒక ప్రముఖ ప్రకటన రంగ సంస్థలో ఆర్టిస్టుగా జీవిత ప్రస్థానాన్ని సాగించి అంచెలంచెలుగా ఎదిగారు. 3 సంవత్సరాలు అలా పనిచేసి హైదరాబాద్ వచ్చి వ్యాపారం చేసేందుకు సంకల్పించారు.

జీవన ప్రస్థానం ఇలా..

1962 – మార్గదర్శి చిట్స్ ఏర్పాటు చేశారు
1965 – కిరణ్ యాడ్స్ అడ్వర్టైజింగ్ ఏజెన్సీ ప్రారంభం
1967 – వసుంధర ఫెర్టిలైజర్స్ వ్యాపారం
1969 – అన్నదాత పత్రిక
1970 –ఇమేజెస్ అవుట్ డోర్ అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీ
1971 –డాల్ఫిన్ హూటల్స్ ప్రారంభం
1972 – ఈనాడు వార్తా పత్రిక

మీడియా రంగంలో..

ఆ తరువాత ప్రియా ఫుడ్స్, ఉషాకిరణ్ మూవీస్, రామోజీ ఫిల్మ్ సిటీ, కళాంజలి షోరూం, ఈటీవీ2, ఈటీవీ కన్నడ, ఈటీవీ మరాఠీ, ఈటీవీ ఉర్దూ, ఈటీవీ బెంగాలి, ఈటీవీ ఒరియా, ఈటీవీ గుజరాతీ, ఈటీవీ బీహార్, ఈటీవీ2, ఈటీవీ భారత్ ఇలా అనేక రంగాల్లో తనదైన ప్రతిభను కనబరిచారు.

సినిమా రంగంలో నిర్మించిన చిత్రాలు..

శ్రీవారికి ప్రేమలేఖలు
మయూరిజి
మౌన పోరాటం
ప్రతిఘటనజి
మెకానిక్ మామయ్య
ఇష్టం
నువ్వే కావాలి
ఆనందం
ఆకాశ వీధిలో
నిన్ను చూడాలని
వీధిజి
నచ్చావులేజి
నిన్ను కలిశాక

అవార్డులు, సన్మానాలు..

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, శ్రీశ్రీ రవిశంకర్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్
యుధవీర్ అవార్డు
బి.డి. గోయెంకా అవార్డు
పద్మ విభూషణ్

**రామోజీరావుకు మంత్రి పొన్నం, స్పీకర్ నివాళి..**

రామోజీ ఫిల్మ్ సిటీలో ఉంచిన రామోజీరావు పార్థివదేహానికి నివాళు లర్పించారు మంత్రి పొన్నం ప్రభాకర్ . దివంగత రామోజీరావు భౌతికకాయంపై పుష్ప గుచ్చం ఉంచి అంజలి ఘటించారు.. ఆలాగే స్పీకర్ గడ్డం శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లు కూడా హాజరై నివాళు లర్పించారు..

**కెటీఆర్ అశ్రు నివాళి**

తెలుగు పత్రికా రంగం, ప్రసార మాధ్యమాల్లో విప్లవాత్మక మార్పులకు బీజం వేసిన మహనీయుడు రామోజీరావు అని బిఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఫిల్మ్‌సిటీలో రామోజీరావు పార్థివదేహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ఈ నష్టం సామాన్యమైనది కాదన్నారు. రామోజీరావు మృతి తెలుగు పత్రికా రంగంతో పాటు ప్రపంచంలోని తెలుగువారందరికీ తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

%ఇక మాజీమంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి లు కూడా రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించారు

**రేపు ఫిలింసిటీలో ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు అంత్యక్రియలు..**

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు ఇవాళ తెల్లవారు జామున మృతిచెందారు. రామోజీరావు పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్ సిటీలోని ఆయన నివాసం వద్దకు తరలించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు రామోజీ ఫిల్మ్ సిటీకి చేరుకొని రామోజీరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు. రామోజీతో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు.రేపు (ఆదివారం) ఉదయం రామోజీరావు అంత్యక్రియలు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీలోఉన్న సీఎం రేవంత్ రెడ్డి రామోజీ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఇప్పటికే సీఎస్ కు ఆదేశాలు జారీ చేశారు.

**రామోజీరావు మృతిపై సిఎం రేవంత్ దిగ్భ్రంతి.. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం**

ఈనాడు గ్రూప్ అధినేత చెరుకూరి రామోజీరావు మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుంది. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు గారు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ%% కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని తెలిపారు.రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని సిఎస్ శాంతి కుమారిని సిఎం రేవంత్ ఆదేశించారు. దీంతో అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ సూచించారు. ఇప్పటికే రామోజీరావు పార్థివ దేహం ఫిల్మ్ సిటీకి తరలించారు.

**రామోజీరావు మృతిపై సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం**

ఈనాడు గ్రూప్ అధినేత చెరుకూరి రామోజీరావు మరణం పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో రామోజీరావు చికత్స పొందుతూ తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. నిన్న మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురైన రామోజీరావును కుటుంబ సభ్యులు.. నానక్‌రామ్‌గూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ రామోజీరావు కన్నుమూశారు.

ఈనాడు అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుంది. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది– సీఎం రేవంత్‌రెడ్డి

ఈనాడు వ్యవస్థాపకులు, ఆత్మీయులు రామోజీరావు పరమపదించారని తెలిసి విచారించాను. క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధతలతో అడుగుపెట్టిన ప్రతి రంగంలో వారు సృష్టించిన నూతన ఒరవడి ఆదర్శనీయమైనది. తెలుగు భాష–సంస్కృతులకు వారు చేసిన సేవ చిరస్మరణీయమైనది. రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటిన వారి క్రాంతదర్శనం స్ఫూర్తిదాయకమైనది.. ఆయన ఒక వ్యక్తి కాదు, శక్తివంతమైన వ్యవస్థ–వెంకయ్య నాయుడు రామోజీరావు అస్తమయం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఎవరికీ తలవంచని మేరు పర్వతం దివికేగింది. ఓం శాంతి– చిరంజీవి

తెలుగు పత్రికా రంగంలో రామోజీ రావు మకుటం లేని మహారాజు. తెలుగులోనే కాదు దేశ పత్రికా రంగంలో ఓ కొత్త ఒరవడిని సృష్టించారు. భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారు. చిత్రసీమలో అదే తీరున సాగి ఉషోదయ కిరణాలను ప్రసరింపజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిలిం సిటీని తెలుగు నేలపై నెలకొల్పారు– బాలకృష్ణ

శ్రీ రామోజీ రావు గారు లాంటి దార్శనీకులు నూటికో కోటికో ఒకరు. మీడియా సామ్రాజ్యాధినేత, భారతీయ సినిమా దిగ్గజం అయినటువంటి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిది. ఆయన మన మధ్యన ఇక లేరు అనే వార్త చాలా బాధాకరం. 'నిన్ను చూడాలని' చిత్రంతో నన్ను తెలుగు సినీ పరిశ్రమకి పరిచయం చేసినప్పటి జ్ఞాపకాలు ఎప్పటికి మరువలేను. ఆ మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను– జూ.ఎన్టీఆర్

రామోజీరావు గారు నిజమైన దార్శనికుడు. భారతీయ మీడియాలో ఆయన విప్లవాత్మక కృషి చేశారు. జర్నలిజం, సినీ రంగంలో ఆయన చేసిన కృషి ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఆత్మకు శాంతి కలగాలి %–% సినీ నటుడు వెంకటేశ్

రామోజీరావు తెలుగు వెలుగు.. ఆయన మృతి తీరని లోటు.సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించారు. ఆయన మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసింది. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని భావించా. కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు. ఆయన తెలుగు ప్రజల ఆస్తి, రామోజీరావు మరణం రాష్ట్రానికే కాదు దేశానికి కూడా తీరని లోటు– చంద్రబాబు

అక్షరయోధుడు రామోజీరావు తుదిశ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా.ఆయన స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనమే

అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారు. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ ను వేదికగా చేశారు. ఆయన కుటుంబానికి నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను– పవన్ కల్యాణ్

రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలుగు పత్రికారంగానికి దశాబ్దాలుగా ఆయన ఎనలేని సేవలందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. రామోజీరావు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను– వైఎస్ జగన్

రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం.స్వయంకృషితో ఎదిగిన గొప్ప దార్శనికుడు రామోజీరావు– కేటీఆర్

సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన ఆయన జీవితం అందరికీ ఆదర్శం. నిరంతర శ్రమ, నిత్యం కొత్తదనం కోసం తపన, చెదరని ఆత్మస్థైర్యం, నిబద్ధత, క్రమశిక్షణ కలగలిసిన గొప్ప వ్యక్తి. తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు చిరస్మరణీయులు. పత్రిక, టీవీ, సినిమా తదితర రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వకారణం. రామోజీరావు గారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, రామోజీ సంస్థల ఉద్యోగులకు నా ప్రగాఢ సంతాపం– హరీష్ రావు

ప్రముఖ సినీ నిర్మాత, మీడియా సంస్థల అధినేత, విద్యావేత్త రామోజీరావు మరణం విచారకరం. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి ఆయన. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా %–% కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

తన కృషితో లక్షలాది మందికి ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి రామోజీరావు. 50 సంవత్సరాల నుంచి ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తున్నారు. 'భారతరత్న'తో ఆయనను సత్కరించడమే మనమిచ్చే ఘనమైన నివాళి– రాజమౌళి

ఆయన ఒక రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకున్నారు. అన్ని రంగాల్లో వారు సేవలందించారు. చాలామందికి ఉద్యోగాలు కల్పించి ఆదుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా– నందమూరి రామకృష్ణ

రామోజీరావు గారి మృతి చాలా బాధాకరం. ఆయన్ని కలిసిన ప్రతిసారి ఎంతో లోతైన జీవిత పాఠాన్ని నేర్చుకున్నాను. ఆయన తెలివి, ధైర్యం, నాపై చెరగని ముద్ర వేశాయి. సినీ పరిశ్రమకు కూడా ఆయన ఎప్పుడూ అండగా నిలిచారు. జర్నలిజం, వినోద రంగంలో అసమానమైన ప్రమాణాలను నెలకొల్పి గొప్ప సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఎంతో మందికి స్ఫూర్తి. ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియచేస్తున్నా– మంచు విష్ణు

## 3 రాష్ట్రాలు.. 3 పరాజయాలు



**హైదరాబాద్:** పాలితులతో పాలకులు ఎంతగా మమేకమైతే అంతగా ఆదరణ ఉంటుంది. అధికారంలో ఉన్నా లేకున్నా ప్ర జలు అలాంటి పాలకులను గుండెల్లో చిరకాలం చిరస్మరణీయంగా ఉం చుకుంటారు. చరిత్ర పుటల్లో కూడా వారి పేరు చెక్కుచెదరకుండా ఉం టుంది. కాని పాలకులు, పాలితులకు దూరమైతే ఎలా ఉంటుందో, పా లకులకు పాలితులకు మధ్య అధికారులు సైంధవుల్లా రాజ్యాంగేతర శ క్తుల్లా మారి అధికారం చెలాయిస్తే ఎలా ఉంటుందో ఇటీవల మూడు ప్రభుత్వాల పతనాలు నిరూపించాయి. తాజాగా, ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోయిన వైఎస్‌ఆర్‌సిపి అధినేత జగన్ రెడ్డి పతనం వెనుక అధికారులే కీలక పాత్ర వహించారని, వారు సిఎంఒ కార్యాలయంలో రాజ్యాంగేతర శక్తులుగా మారి మంత్రులు, ఎంఎల్‌ఎలకు, ప్రజలకు సిఎంను దూరం చేశారని దాని ఫలితమే జగన్ ఓటమి అంటూ ఆ పార్టీకి చెందిన మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా సంచలనంగా వ్యాఖ్యానించారు.

సిఎం జగన్ మోహన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో ఏమి జరుగుతుందో, ప్రజల నిజ సమస్యలేమిటో తెలియకుండా సిఎంఒలో ఐఎఎస్ అధికారి ధనుంజయరెడ్డి అడ్డుగోడలు సృష్టించారని రాజా సంచలనంగాబాంబు పేల్చారు. సిఎంఒలో అదనపు కార్యదర్శిగా పని చేసిన కె. ధనుంజయ రెడ్డి సిఎంకు, ప్రజలకు మధ్య పాతాళమంతా అగాథం సృష్టించారని, దీనితో జగన్ మోహన్ రెడ్డి అవమానకరమైన ఓటమిని చవిచూశారని దీనికి ఆ అధికారే కారణమని కూడా రాజా నిందించారు. సీనియర్ ఐఎఎస్ అధికారి ధనుంజయ రెడ్డి సమైక్య రాష్ట్రంలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో కీలక అధికారిగా ఎన్నో శాఖల్లో సమర్థుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. నిజానికి ఆయన సర్పంచ్ స్థాయి నుంచి ఐఎఎస్‌గా ఎదిగి ఆ తర్వాత పాలకులకు విశ్వసనీయ అధికారిగా జగన్ పాలనలో సిఎంఒ అదనపు కార్యదర్శిగా పని చేసి చివరి సమయంలో విమర్శల పాలు కావలసివచ్చింది.రాజా చేసిన వ్యాఖ్యలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఆ రాష్ట్రంతో పాటు ఒడిశాలో అధికారం కోల్పోయిన నవీన్ పట్నాయక్, ఐదు నెలల క్రితం సిఎం పదవిని చేజార్చుకున్న కెసిఆర్ సిఎంఒ కార్యాలయానికి కూడా వర్తిస్తాయని ఈ మూడు రాష్ట్రాల అధికార, అనధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు సిఎంఒ కార్యాలయాలు బ్యూరోక్రాట్ల పాలనకు నిలయంగా మారకూడదు. అవి ప్రజలకు, వారి తరపున ప్రతినిధులుగా ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపిలకు మధ్య వారధిలా ఉండాలి. ఈ అధికారులు సిఎంఒకు కళ్ళు, చెవులుగా ఉండడమే కాకుండా ప్రజలతో నిత్య సంబంధాలున్న ప్రజా ప్రతినిధులకు కూడా అందుబాటులో ఉండాలి, వారికి సిఎంను కూడా అందుబాటులో ఉంచాలి. అప్పుడే ప్రజాక్షేత్రంలోని అసలు సమస్యలు, పాలనలో మంచి చెడులు అధినేత దృష్టికి వస్తాయి. తప్పులుంటే సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుంది. కాని ఈ అధికారులు సూపర్ పవర్లుగా మారి ప్రజా ప్రతినిధులకు కూడా అధినేతలను కలిసే అవకాశం కల్పించకపోవడంతో సిఎంలు అధికారం కోల్పోవలసి వస్తుందని రాజా వ్యాఖ్యలను సమర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, కొందరు రిటైర్డు అధికారులు అంటున్నారు. ఒడిశాలో 24 ఏళ్ళుగా ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలన సాగించిన నవీన్ పట్నాయక్ పదవీచ్యుతుడు కావడానికి కూడా అక్కడ ప్రైవేటు సెక్రటరీగా పని చేసిన వికె పాండ్యన్ కారణమని రాజకీయ, అధికార వర్గాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రచారం జరుగుతున్నది. వికె పాండ్యన్ గడిచిన కొన్ని సంవత్సరాలుగా సూపర్ సిఎంగా వ్యవహరించారని, పరిపాలనలో సిఎంకు, ఇతర ప్రజా ప్రతినిధులకు మధ్య గ్యాప్ పెంచారని అక్కడ ప్రస్తుతం విజయ దుందుభి మోగించిన బిజెపి వర్గాలు ఎన్నికల్లో దీన్నే ప్రధాన ప్రచార అస్త్రంగా వాడుకున్నాయని అంటున్నారు.చివరకు నవీన్ పట్నాయక్ ఈ ఈ ఆరోపణలను ఖండించినా ప్రజలు విశ్వసించకుండా ఆయనను అధికారానికి దూరం చేశారు. తమిళనాడుకు చెందిన వికె పాండ్యన్ నవీన్ పట్నాయక్‌కు పదిహేనేళ్లుగా కుడిభుజంగా పని చేశారు. పాలనలో ఎన్నో సంస్కరణలకు ఆద్యుడుగా నిలిచారు. అయితే నవీన్ పట్నాయక్‌కు కుటుంబం లేకపోవడంతో పాండ్యన్ సిఎంఒకు ఆయనే అన్నీ తానై వ్యవహరించి దేశవ్యాప్తంగా వివాదాస్పద అధికారిగా నిలిచారు. భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ హయాంలో కూడా సిఎంఒలో కార్యదర్శిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి వ్యవహార శైలిపై కూడా ప్రస్తుతం రాజకీయ అధికార వర్గాల్లో దుమారం రేగుతున్నది. రాజశేఖర్ రెడ్డి కూడా కెసిఆర్‌ను ప్రజా ప్రతినిధులకు దూరం చేశారని, ఏనాడు వారు ప్రజా సమస్యలతో ప్రగతి భవన్‌కు వస్తే వారిని కెసిఆర్‌తో కలిసే అవకాశం కల్పించే వారు కాదని మాజీ ఎంఎల్‌ఎలు అంటున్నారు.తమ అధినేతను కలిసే అవకాశం నిరాకరించడమే కాకుండా అపాయింట్‌మెంట్ పేరిట గంటల తరబడి నిరీక్షణకు గురి చేసేవాడని వారు చెబుతున్నారు. అధినేత భేటీకి ఈ అధికారే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరేవి కాదని ఫలితంగా ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్రంలో మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్‌కు చివరి దాకా వెన్నంటి ఉన్నారు. కాని ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి.ఈ మూడు ప్రభుత్వాల పతనానికి సిఎంఒ అధికారుల వివాదాస్పద పాత్రనే పూర్తిగా కారణం కాకున్నా అనేక కారణాల్లో ఇదే బలమైన కారణమని వారు ఎన్నో సంఘటనలు ఉదహరిస్తూ చెబుతున్నారు. ఈ అనుభవాల ఫలితమో మరేమిటో గాని నాలుగో సారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడు గురువారం ఎంపిల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు కేంద్రమైన సిఎంఒలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని తానే అన్నీ ఇకపై చూస్తానని, వింటానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ - ఆశావాహుల్లో హుషార్

అగ్రనేతలతో కూడా సమావేశమవుతారు. ఈ సందర్భంగా మంత్రివర్గ వి స్తరణ, కార్పొరేషన్ పదవులపై చర్చిస్తారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వద్ద పీసీసీ అధ్యక్ష పదవి కూడా ఉంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం అయిన వెంటనే పీసీసీ అధ్యక్ష పదవి వేరే వారికి కట్టబెడతారని అనుకున్నారు. ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రావడంతో పీసీసీ పదవి రేవంత్ రెడ్డి దగ్గర ఉండిపోయింది. ఇప్పుడు పీసీసీ పదవి వేరే వారికి ఇవ్వనున్నారు. పీసీసీ పదవికి ఆశావాహుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. అధిష్టానం దగ్గర కొంత మంది పేర్లు పరిశీలన ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి కూడా కొంత మంది పేర్లు అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలమైన వారికి పీసీసీ పదవి ఇప్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.రేవంత్ రెడ్డి సర్కార్‌లో మంత్రివర్గంలో చోటు దక్కని సీనియర్లు పీసీసీ అధ్యక్ష పదవిపై కన్ను వేసి అటు అధిష్టానం వద్ద ఇటు ముఖ్యమంత్రి వద్ద పైరవీలు సాగిస్తున్నారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ మెజార్టీ పరిగణనలోకి తీసుకుని పదవులు ఇచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది. అవకాశం ఉన్న మంత్రి పదవులు ఇవ్వగా, మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇస్తారు. శాసనసభ ఎన్నికల సమయంలో కొందరిని బుజ్జగించడం కోసం పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి కార్పొరేషన్ పదవులు ఇవ్వడానికి హామీలు కూడా ఇచ్చారు. వీటి అన్నింటిని పరిగణనలోకి తీసుకుని పదవులు పంచే అవకాశం ఉంది.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కూడా కొందరికి కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం ఉందని వాదనలు వినిపిస్తున్నాయి.

## చేపమందు ప్రసాదం పంపిణీ .. నాంపల్లిలో పోటెత్తిన జనం

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం చేపమందు ప్రసాదం పంఫిణి ప్రారంభమైంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం శ్యాం ప్రసాద్, దానం నాగేందర్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి లతో కలిసి కార్యక్రమాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ప్రారంభించారు.ముందుగా చేప ప్రసాద పంపిణీ చేప ప్రసాదాన్ని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్నాథ్ గౌడ్, సోదరుడు గౌరీ శంకర్లు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చేప మందును వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 150 సంవత్సరాలుగా చేప మందు పంపిణీ జరుగుతుందన్నారు.

చాలా కాలంగా చేప మందు పంపిణీ విశ్వాసంతో ప్రజలు వేసుకుంటున్నారని తెలిపారు. అస్తమా, శ్వాస సంబంధిత వ్యాధిగ్రస్తులు ఈ ఫిష్ మెడిసిన్ వేసుకుంటారని, వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాల నుండి కూడా ఈ చేప ప్రసాదం కోసం ప్రజలు వస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం చేప ప్రసాదం కోసం చేపలు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం రేపటి వరకు కొనసాగనుంది.

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# నేడు మూడవసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడి ప్రమాణ స్వీకారం

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్8:** దమరోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారం చేపట్టబోతున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నలగట్టు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పార్లమెంట్ ఫలితాల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ దక్కించుకోగా మండల కేంద్రంలో బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇప్పటివరకు మూడోసారి అధికారం చేపట్టిన పార్టీగా బిజెపి అవతరించబోతుందని ఎన్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడబోతుందని అన్నారు.ప్రధానిగా నరేంద్ర మోడీ నేడు ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తున్నారని తెలిపారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలో మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి ఈరోజు పెద్ద ఎత్తున బిజెపిని తెలంగాణ వ్యాప్తంగా 8 సీట్లు ఇచ్చి మా పార్టీ ఆశీర్వదించారని గుర్తు చేశారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల కల్లబొల్లి మాటలనూ ప్రజలు నమ్మలేదని ఈ గెలుపుతో అర్థం అయిపోయిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా మండల నాయకులు దారమళ్ళ ఉపేందర్,సిరికొండ మధుసూదన్,పోలిక పొంగు మన్సూర్,సురేష్, వెంకటేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నకు దక్కిన గౌరవం

**- ఎమ్మెల్సీ గా గెలుపుపొందిన ప్రజాగొంతుకకు హార్దిక శుభాకాంక్షలు**

**- తీన్మార్ మల్లన్న టీం మండల అధక్షుడు భూక్య విజయ్ నాయక్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్8:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపొందిన ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన తీన్మార్ మల్లన్న టీం నర్సిం హూలపేట మండల అధ్యక్షుడు భూక్య విజయ్ నాయక్ అన్నారు.ఎన్నో నిర్బాంధాలు, ఎన్నో కేసులు పెట్టి భయపెట్టాలని చూసిన ఎన్నడు ఎవరికి దడవకుండా తన గళం ప్రజల పక్షం వైపే నడిచింది.గత ప్రభుత్వం 74కు పై కేసులు పెట్టి జైలుకు పంపిన ప్రశ్నించడం ఏనాడు ఆపలే ఆ ప్రశ్న ఇయ్యాల మేఘమై ప్రజల పై తొలకరి జల్లులా కురిసెందుకు చట్ట సభల్లో అడుగు పెట్టనుందనీ ఆయన అన్నారు.

# తీన్మార్ మల్లన్నకి అధిక మెజారిటీ అందించిన పట్ట భద్రులకు కృతజ్ఞతలు

**- మండల కాంగ్రెస్ యువనాయకులు మంద నరేష్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్8:** జూన్ 4 నవెలువడిన పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థితీన్మార్ మల్లన్న కి నర్సంపేట నియోజకవర్గపట్ట భద్రులు అధిక మెజారిటీ ఇచ్చి తీన్మార్ మల్లన్న అధిక మెజారిటీతో గెలుపొందేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పట్టభద్రులకి కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకంతో విశ్వాసంతో నూటికి నూరు శాతంఓటువేసిన అన్నివర్గాల ప్రజలకు ఈ యొక్క ఎన్నికల్లో బాధ్యత గా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అనునిత్యం శ్రమించిన పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేసిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంద నరేష్.

# ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్8:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో కరకగూడెం మండలం రేగళ్ల గ్రామ పంచాయతీలోని మదన్నగూడెం చింతలగుంపు గ్రామాల రైతులు ప్రజల పోడు భూముల సమస్య కరెంట్ విద్యుత్ సదు పాయం అందించాలని అక్కడి ప్రజలతో కలిసి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ప్రజల పూర్తి సమస్యలను క్లుప్తంగా తెలుసుకొని త్వరలో వారి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా వసంతరావు , ఉప సర్పంచ్ నారాయణ,మండల నాయకులు తోలెం నారాయణ,కార్యకర్తలు యువకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనులకు రైతులు శ్రీకారం



**తొలి అక్షరం/పినపాక,జూన్8:** పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా మృగశిరకార్తె, మిరుగు నిర్వహించినారు. వాతావరణంలో కలిగే మార్పులకు అనుగు ణంగా పండుగలు జరుపు కొంటారని రైతులు చెబుతున్నారు.సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి కార్తె ఏర్పడు తుందని పండితులు పేర్కొంటున్నారు.తొలికరి జల్లుల పలకరింపు ఇప్పటి నుంచి ప్రారంభమవుతాయి. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయనున్నారు. వ్యవసాయ పనులకు రైతులు శ్రీకారం చుట్టారు.

# రామోజీరావుకి ఘన నివాళులర్పించిన మరిపెడ జర్నలిస్టులు



**తొలి అక్షరం/మరిపెడ,జూన్8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలో తెల్లవారు జామున మృతి చెందిన మీడియా మొఘల్ చెరకూరి రామోజీ రావుకు మరిపెడ ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్ మాట్లాడుతూ...వ్యక్తిగా మొదలైన రామోజీ రావు ప్రస్థానం లక్షలాది మందికి అండగా నిలబడే వ్యవస్థగా ఎదిగిన తీరు నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి ఆయన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. మార్గదర్శి చిట్ ఫండ్స్ తో మొదలై సితార సినీపత్రిక ఈనాడు దినపత్రిక,ప్రియా పచ్చళ్ళు,కళాంజలి షోరూమ్లు,ఈటీవీ చానళ్ళు నెలకొల్పి తెరుగులేని పారిశ్రామిక వేత్తగా దేశంలో ప్రఖ్యాతి గాంచారని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామోజీ ఫిలిం సిటీ నిర్మాణం ఆయన జీవితంలో కలికితురాయిగా నిలిచిందన్నారు.80కి పైగా చలన చిత్రాలను నిర్మించిన కళామ్మతల్లి ముద్దుబిడ్డగా అభివర్ణించాడు. క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధతలతో చేపట్టిన ప్రతి రంగంలో నూతన వరవడి సృష్టించి చరిత్రలో నిలిచారని కొనియాడారు.

తెలుగు జాతికి గర్వకారణమైన పద్మవిభూషణ్ రామోజీరావు లేనిలోటు మీడియా రంగానికి పూడ్చలేనిదన్నారు.ఈ సంతాప కార్యక్రమంలో డోర్నకల్ ఎలక్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గండి విష్ణు,మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మారం అనంతరాములు, కోశాధికారి సతీష్,సీనియర్ రిపోర్టర్లు దాసరోజు బాలకృష్ణ,కారంపూడి వెంకటేశ్వర్లు, గంధసిరి ఉప్పలయ్య, సూరబోయిన ప్రవీణ్ కుమార్, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ మృతి పట్ల సంతాపం తెలియజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం



**తొలి అక్షరం/పినపాక, జూన్ 8:** ఈనాడు సంస్థల అధిపతి రామోజీ రావు శనివారం తెల్లవారుజామున ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందడం బాధాకరమని ఆయన మృతిపట్ల పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సంతానం వ్యక్తం చేశారు.మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ....ఆయన మరణం తీరని లోటని,తనకు తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించారని అన్నారు. అక్షర యోధుడుగా,తెలుగు వెలుగుగా పేరున్న రామోజీరావు సేవలు ఎనలేనివని తెలిపారు.తెలుగువారి జీవితాల్లో అత్యంత ప్రభావవంత మైన ముద్రవేశారని కొనియాడారు. సమస్యలపై పోరాటంలో రామోజీరావు అందరికీ స్ఫూర్తి అని అన్నారు.తెలుగు రాష్ట్రాలకు, దేశానికి మంచిని మంచిగా,చెడును చెడుగా చాటిచెప్పారని తెలిపారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఘనంగా మృగశిర కార్తె వేడుకలు





**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్8:** మృగశిర కార్తెకి చేపలు తింటే ఈ సమస్యలు రావట..మృగశిర కార్తె ప్రారంభమైంది.వర్షాకాలానికి ప్రారంభం ఈ మృగశిర కార్తె. శనివారం గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం ఉంటుంది.ఇక చేపల మార్కెట్లన్నీ కిటకిటలాడతాయి. ఎక్కడ చూసినా చేపలే కనిపిస్తాయి ఏ ఇంట్లో అయినా ఆ ఘుమఘుమలే ఉంటాయి.అసలు ఎందుకు చేపలు తింటారు.వీటిని కొనడం కోసం జనాలు ఎందుకు ఎగబడతారు.వీటిని తినడం వల్ల లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.మృగశిర కార్తె ప్రారంభం చేపలు తినేందుకు ఎగబడుతున్న జనం మృగశిర కార్తె రోజున మండే ఎండలతో అల్లాడిన జనం మృగశిర కార్తె రాగానే కాస్తా రిలాక్స్ అవుతారు.ఎందుకంటే ఈ వర్షాలకు సూచన. ఇది 15 రోజుల పాటు ఉంటుంది. ఈ మృగశిర కార్తె రోజున చేపలు తింటారు.ఎండాకాలం ఎండలు మృగశిర కార్తెతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడుతుంది. వాతావరణం చల్లబడుతుంది. అయితే మన శరీరం ఉష్ణోగ్రత కూడా తగ్గుతుంది. కానీ, పూర్తిగా కాదు.దీంతో శరీరంలో వేడిని మెయింటెయిన్ చేసి ఆరోగ్య సమస్యలు రాకుండా చేపలు సహకరిస్తాయి. వర్షాకాల సమస్యలకి దూరంగా.సాధరణంగా వర్షాకాలం అంటేనే జలుబు, దగ్గు, జ్వరంతో పాటు జీర్ణ సమస్యలు ఉంటాయి. ఇమ్యూనిటీ కూడా తగ్గుతుంది. ఇలాంటి సీజనల్ వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు ఇమ్యూనిటీని పెంచుకునేందు చేపలు తినాలని సూచిస్తున్నారు నిపుణులు.చేపల్లోని పోషకాలు గుండెజబ్బులని దూరం చేస్తాయి. వీటల్లో మనకి అవసరమయ్యే ఎన్నో మాంసకృత్తులు, అమైనో యాసిడ్స్ ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి మేలు చేస్తాయి. అంతే కాకుండా చేపల్లో విటమిన్స్ ఎ, డిఇకే ఉంటాయి. వీటితో పాటు థయామిన్, రిబోఫ్లేవిన్, నియోసిన్లు ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేసేవే. చేపల్లోని ఐరన్ కంటెంట్ మెదడు ఎదుగుదలకు సాయం చేస్తుంది. వీటి ద్వారా లభించే విటమిన్ డి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. చిన్న చేపల్ని తిన్నప్పుడు కాల్షియం, ఐరన్ సమృద్ధిగా అందుతాయి. రక్తవృద్ధికి కారణమయ్యే హిమోగ్లోబిన్ కూడా చేపల ద్వారా లభిస్తుంది.

**చేపలు తినడం వల్ల బీపి దూరం**

బీపి దూరం.చేపల్లోని కొవ్వు బీపిని కంట్రోల్ చేస్తాయి. ఇందులోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి చూపునకు మేలు చేస్తాయి. వీటిని తినడం ఆస్తమా పేషెంట్స్‌కి కూడా మంచిది. అదే విధంగా కొంతమంది మృగశిర కార్తె రోజున ఇంగువ కూడా తింటారు. సముద్రపు చేపల్లో అయోడిన్ ఉంటుంది. వీటిని వండేటప్పుడు ఉప్పు సరిగ్గా చూడాలి. లేకపోతే ఎక్కువ అవుతుంది. అదే విధంగా తాజా చేపలను తినడం వల్ల విటమిన్ సి అందుతుంది. దీని కారణంగా చర్మం కూడా మెరుస్తుంది. నీటిని తాగితే స్కిన్ మెరుస్తుందట.చేపల్లోని ఎన్నో తినడం వల్ల ఎన్నో విటమిన్స్ మనకి అందుతాయి. వీటిలోని పోషకాలు గుండె సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా వీటిని గర్భిణీలు తినడం చాలా మంచిది. ఇవి తినడం వల్ల గర్భవతులకే కాదు పుట్టబోయే పిల్లలకి కూడా చాలా మంచిది. దీని వల్ల ఆరోగ్యానికి మంచి జరుగుతుందని నిపుణులు అంటున్నారు. అందం, ఆరోగ్యానికి కూడా చేపలు తినడం వల్ల మేలు జరుగుతుంది.

# బర్డ్ ఫ్లూతో మృతి చెందిన మొదటి వ్యక్తి .. చికెన్ తినాలా వద్దా.. తెలంగాణ ప్రభుత్వం సూచనలివే..



**హైదరాబాద్:** బర్డ్ ఫ్లూ కారణంగా ప్రపంచంలోనే మొదటి మానవ మరణం మెక్సికోలో నమోదైంది. ప్రపంచంలో ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (హెచ్5ఎన్1) కారణంగా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, జారండ్‌లలో కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 7 శుక్రవారం నాడు తెలంగాణ ఆరోగ్య శాఖ కీలక సూచనలు జారీ చేసింది. బర్డ్ ఫ్లూ కారణంగా ప్రపంచంలోనే మొదటి మానవ మరణం సంభవించినట్లు ప్రకటించింది. ఈ కేసు మెక్సికోలో నమోదైనట్లు స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ %ఔనూ% తెలిపిన వివరాల ప్రకారం, 59 ఏళ్ల వ్యక్తి గత కొంత కాలంగా తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అతిసారం, వికారంతో బాధపడినట్లు ప్రకటించింది. చికిత్స పొందుతూ మరణించినట్లు ప్రకటన విడుదల చేసిందని తెలంగాణ ఆరోగ్య శాఖ తెలిపింది.దీనిపై ప్రజలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచించింది. అయితే, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని క్లారిటీ ఇచ్చింది. ప్రముఖ ఇంగ్లీష్ పత్రిక ది హిందూ నివేదిక ప్రకారం.. గాలి ద్వారా సంక్రమించే ఇలాంటి వ్యాధులకు ప్రధాన కారణం పక్షిజాతి జంతువులే అని తెలిపింది. ఈ జాబితాలో అధికంగా కోళ్లు, బాతులు ఇతర పక్షులు ఉన్నట్లు వివరించింది. ఇవి సాధారణంగా పెద్ద సంఖ్యలో అనారోగ్య సమస్యలకు గురి చేస్తాయని తెలిపింది. ఒకరికి సోకితే ఆ వ్యాధి వ్యాప్తి అతి తక్కువ సమయంలో ఎక్కువ మందికి ప్రబలే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా పెరటి పక్షులు, పావురాలు ఇలా ఇతర జాతులతో సహా, మానవులు పెంచుకునే కొన్ని రకాలా అటవీజాతి పక్షుల కారణంగా కూడా అధిక ప్రమాదం ఉందని తన నివేదికలో పొందుపరిచింది. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెప్పింది. ఇంట్లో పెంచుకునే పక్షులే కాకుండా లైవ్ బర్డ్ మార్కెట్లు, కోళ్ల ఫారమ్ లద్వారా కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉన్నట్లు తెలిపింది. వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన పక్షుల జాతి నుంచి కూడా సంక్రమించే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ముఖ్యంగా పొలాలలో పౌల్ట్రీని నిర్వహించే వ్యక్తులు, అలాగే పౌల్ట్రీ కీపర్లు, పక్షులు ఉండే పరిసరాలకు దగ్గరగా ఉండే వారు, తరచుగా ఆ ప్రాంతాల్లో సంచరించడం వలన అధిక ప్రమాదం సంభవిచే అవకాశం ఉందని పేర్కొంది. బర్డ్ ఫ్లూ లేదా అనుమానిత పక్షులు, జంతువులతో సన్నిహిత సంబంధాన్ని నివారించడం.అలాంటి లక్షణాలు ఉన్న జంతువులు, వ్యక్తులకు దూరంగా ఉండటం.చికెన్, గుడ్లు లాంటివి పచ్చిగా లేదా తక్కువగా ఉడికించిన వాటిని తినకపోవడం.ముఖ్యంగా పౌల్ట్రీ ఉత్పత్తులకు దూరంగా ఉండటం.ఒకవేళ తినాలనిపిస్తే అందులోని వైరస్‌ను చంపడానికి వరకు ఉడికించాలి.పౌల్ట్రీ గుడ్లను తాకిన తర్వాత చేతులు బాగా సబ్బుతో కడగాలి.చేతులు శుభ్రంగా కడగకుండా శరీరంలోని వివిధ భాగాలకు, చర్మానికి తాకకుండా జాగ్రత్తలు వహించాలి.శానిటైజర్ వాడకం, పరిశుభ్రత పాటించడం తప్పనిసరి.

అనారోగ్యంగా ఉన్నప్పుడు లేదా అనారోగ్యంతో ఉన్నవారి బట్టలు, పాత్రలు, ఇతర వస్తువుల తాకడం మానుకోవాలి.

**బర్డ్ ఫ్లూ ముఖ్య లక్షణాలు:**

తరచూ తీవ్ర జ్వరం
దగ్గుజి
శ్వాస సమస్యలు
కండరాల నొప్పులు

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**- తీన్మార్ మల్లన్న టీం క్యూ న్యూస్**

**శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్8:** వరంగల్,ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు పాలకుర్తి నియోజకవర్గం క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్ తెలిపారు.

శుక్రవారం రాత్రి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచిన సందర్భంగా శనివారం రోజున తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలే ఎజెండాగా తీన్మార్ మల్లన్న పోరాడుతూ ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన,ఎవరు అన్ని కేసులు పెట్టిన వెనుకడుగు వేయకుండా నిత్యం ప్రజల సమస్యల కొరకు పోరాడుతూ,బెదిరింపులకు, గురి చేసిన కూడా ఎవరికి భయపడకుండా సమస్యలను ఎదుర్కొని, త్యం ప్రజలకు ,యువతకు అండగా నిలవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందారన్నారు.

తీన్మార్ మల్లన్న కు ఓటు వేసిన పట్టభద్రులందరికీ, మా తీన్మార్ మల్లన్న టీం సభ్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్8:** పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కత్తుల కట్టయ్య మరణించడంతో ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం మండల పరిధిలోని కల్లెడ, గోపనపల్లి, అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన రావుల వీరయ్య, జరిపోతుల రజిత ఎర్రబోయిన సాయిలు బురికి సాయిలు,గుజ్జ పుష్పలత ల కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట శాసన సభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజ ఎమ్మెల్యే ఆయన వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల గ్రామ శాఖల అధ్యక్షులు,మండల గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# మోడీకి సోషల్ మీడియా దెబ్బ!




ఎగ్జిట్ పోల్‌లో వచ్చిన ఫలితాలే ఎగ్జాక్ట్ పోల్‌లో వస్తాయని భావించిన భారతీయ స్టాక్ మార్కెట్లు ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవ డంతో కుప్పకూలాయి.లక్షల కోట్ల సంపద ఒక్క రోజులో ఆవిరైపోయింది. సామాన్య మదుపరులు చాలా నష్టపోయారు. మోడీ 3.0 కి పూర్తిస్థాయి మెజారిటీ రాకపోవడంతో ఆర్థిక సంస్కరణలు ప్రాధాన్యాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని స్టాక్ మార్కెట్లు భావించాయి.సారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం ముఖ్యంగా యూట్యూబర్లు ధృవ్ రాతి, రావిష్ కుమార్, తులసి చందు వంటి వారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడంలో కీలకమైన పాత్ర పోషించారు. కేవలం ధృవ్ రాతి వీడియోలను 69 కోట్ల మంది ప్రజలు వీక్షించారంటే వారి ప్రభావాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో జరిగిన ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో అని ప్రపంచం మొత్తం ఎదురు చూసింది. 18వ లోక్‌సభకు జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 64.2 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని చరిత్ర సృష్టించారు. సుదీర్ఘంగా 81 రోజులు సాగిన ఈ ఎన్నికల ప్రక్రియ, కేంద్రంలో మళ్లీ కమల వికాసమా లేక హస్తవాసియా అనే ఉత్కంఠ నేటితో తెరపడ్డది. ఓటర్లు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. భారత దేశ ప్రజలు చైతన్యస్ఫూర్తిని తమ ప్రజా తీర్పు ద్వారా రుజువు చేశారు.'అబ్ కి బార్ చార్ సవ్ పార్' అనే నినాదంతో మూడోసారి అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావాలనుకున్న ఎన్‌డిఏ కూటమికి ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. వారు ఊహించిన ఫలితాలు రాలేవు. గత పది ఏండ్ల కాలంలో మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుదల వంటి అంశాలు ప్రజల్లో బిజెపిపై నమ్మకం తగ్గేలా చేశాయి. కుల, మతాల పేరుతో ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కలలు కన్న కమలనాథుల కలలు కల్లలు అయ్యాయి, చార్ సవ్ పార్ లక్ష్యానికి దూరమైంది. అయోధ్య రాముణ్ణి ఎన్నికల్లో వాడుకొని లబ్ధి పొందాలని భావించినా కూడా ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేదు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో కొంత వరకు సఫలం అయిందని చెప్పవచ్చు. మోడీ 3.0 మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తారు అనే అంశం ప్రజల్లోకి బాగా వెళ్ళి, బిజెపి ఓటు బ్యాంకుకి గండికొట్టింది. దేశంలో ఏ రాజకీయ పార్టీ దూద్ కా దులా కాదని గ్రహించిన ప్రజలు దేశ భవిష్యత్తు కోసం చారిత్రాత్మక తీర్పుని ఇవ్వడం ద్వారా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగినట్టుగా మనం భావించవచ్చు. ప్రతిపక్షానికి కావలసినంత బలాన్ని ఇచ్చా రు. విధానపర నిర్ణయాలలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది.ఎగ్జిట్ పోల్‌లో వచ్చిన ఫలితాలే ఎగ్జాక్ట్ పోల్‌లో వస్తాయని భావించిన భారతీయ స్టాక్ మార్కెట్లు ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవడంతో కుప్పకూలాయి.లక్షల కోట్ల సంపద ఒక్క రోజులో ఆవిరైపోయింది. సామాన్య మదుపరులు చాలా నష్టపోయారు. మోడీ 3.0 కి పూర్తిస్థాయి మెజారిటీ రాకపోవడంతో ఆర్థిక సంస్కరణలు ప్రాధాన్యాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని స్టాక్ మార్కెట్లు భావించాయి. ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం ముఖ్యంగా యూట్యూబర్లు ధృవ్ రాతి, రావిష్ కుమార్, తులసి చందు వంటి వారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడంలో కీలకమైన పాత్ర పోషించారు. కేవలం ధృవ్ రాతి వీడియోలను 69 కోట్ల మంది ప్రజలు వీక్షించారంటే వారి ప్రభావాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.ఉత్తర భారత దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రొజెక్టర్లు పెట్టి మరి ఈ వీడియోలను ప్రజలు వీక్షించారు. వీరి ద్వారా దాదాపుగా 20%- 25% ఓటర్లు ప్రభావితం అయ్యారని ఒక అంచనా. మరోవైపు ప్రపంచంలోనే అత్యధికంగా సోషల్ మీడియా వినియోగంలో ఉన్న బిజెపి పార్టీ తనకు అనుకూల మీడియా ద్వారా అత్యధికంగా ప్రచారం చేసింది. కానీ బిజెపి అనుబంధ సోషల్ మీడియా వీక్షకులు ధృవరాతి వంటి వారితో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉన్నారు.ఉత్తర భారత దేశంలో బిజెపి ప్రాభవం తగ్గుతూ ఉంటే దానికి భిన్నంగా దక్షిణ భారత దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కూటమికి ప్రజలు పట్టంకట్టారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమల వికాసం జరిగింది. ఆరు నెలల కింద జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొంత వరకు తగ్గింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తన పరిపాలనపై ఈ ఎన్నికలను రెఫరెండంగా చెప్పారు. ఈ ఫలితాలను పరిశీలిస్తే ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఏర్పడిందని, ప్రజలు వారి పాలన పై 50% మాత్రమే సంతృప్తితో ఉన్నారని మనకు అవగతం అవుతుంది.కాంగ్రెస్ పార్టీపై ఏర్పడిన వ్యతిరేకత, మోడీ మానియా, బిఆర్ఎస్ ఓటు బ్యాంక్‌లు బిజెపి వైపు టర్న్అవుట్ అయినట్టుగా ఎన్నికలఫలితాలను చూస్తే మనకు అర్థమవుతుంది. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి తన ఓటు బ్యాంకుని గణనీయంగా పెంచుకోగలిగింది. ఈ ఆరు నెలల కాలంలో బిఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సఫలమైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలు విస్తృత స్థాయిలో ప్రజల్లో చర్చించడం ద్వారా బిఆర్ఎస్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లెలా చేసింది. దాని ఫలితమే బిఆర్ఎస్ ఓట్ షేరింగ్ పడిపోవడానికి కారణమైంది.

పాలకులు ప్రజా అభీష్టం మేరకు పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, నియంతృత్వ పోకడలను ప్రజలు సహించరని మొన్నటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నేటి పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి.ఎన్నికల ఫలితాల ద్వారానైనా రాజకీయ పార్టీల వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యాలుగా పాలకులు పని చేయాలని రాజకీయంగా లబ్ధికి కులమతాలను వాడుకోకూడదని వారికి అర్థం కావాలి. అధికార, అర్థబలాలే కాకుండా ప్రజాబలం ఉంటేనే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మనగడ సాధ్యమవుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా పాలకులు నిర్ణయాలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, కార్మికుల కర్షకుల సంక్షేమానికి పాటుపడుతూ, మహిళా సాధికారత సాధిస్తూ, భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.

## ఎన్నికల తీర్పు.. ఒక ముందడుగు..

# అయినా పోరు కొనసాగాల్సిందే

చెప్పుకోదగింది. తాము ప్రజాస్వామ్యానికీ రాజ్యాంగానికీ ఎంత విలువ ఇస్తామో ఈ తీర్పు ద్వారా ప్రజలు చాటి చెప్పారు. 2014లోనూ 2019లోనూ పరిపూర్ణ ఆధిక్యత తెచ్చుకున్న బిజెపికి ఈ సారి ప్రజలు ఆ అవకాశం నిరాకరించారు. 303 స్థానాలున్న బిజెపి సీట్ల సంఖ్య ఈసారి 240కి పడిపోయింది. అంటే 21 శాతం తగ్గింది. ఎన్.డి.ఏ కు 292, 'ఇండియా' వేదికకు 234 స్థానాలు వచ్చాయి.మోడీ పదేళ్ల పాలన నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ పాలన మొత్తం లక్షణం నియంతృత్వ పోకడలతో హిందూత్వ మతతత్వ ఎజెండాను అమలు జరిగింది. రాజ్యాంగ వ్యవస్థలో ప్రతి అంగమూ దిగ్బంధానికి గురైంది. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట పెట్టుకోవడానికి దారితీసింది. ఎన్నికల సన్నాహక దశలోనే ఇది ప్రతిబింబించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా పెట్టుకుని దాడి చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు జైళ్ల పాలైనారు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) వంటి రాజకీయ పక్షాలపై కక్ష సాధింపు సాగింది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రతిపక్షానికి సమాన అవకాశం లేకుండా పోయింది. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ శోచనీయమైన పాత్ర పోషించింది. వెన్నెముక లేని కమిషనర్లతో నియమించబడిన ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళి ఘోర ఉల్లంఘనలను శిక్షించడంలో గట్టిగా నిలబడలేక విఫలమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాలలో ముస్లింలపై విషం కక్కుతున్నా హద్దు ఆపూ లేకపోయింది. పోలింగ్ శాతానికి సంబంధించిన లెక్కలను క్రోడీకరించడంలో పారదర్శకత చూపించలేక అనవసర సందేహాలకూ తావిచ్చింది. ఈ కీలక రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయతకు విఘాతమేర్పడింది. కార్పొరేట్ మీడియావరణాన్ని పూర్తిగా బిజెపి గుత్తాధిపత్యంలోకి తెచ్చేసుకుంది. సోషల్ మీడియాలోనూ భారీ వనరులు గుమ్మరించింది. ప్రచారంలోనూ ఓటర్లకు పంచిపెట్టడం కోసమూ వేల కోట్లు వెచ్చించింది.

**సమస్యలు ముందుకు..** ఈ మొత్తం ప్రచారంలో మోడీ, ఆయన హంగుదార్లు 'ఇండియా' వేదిక లోని పార్టీల పట్ల బెదిరింపులూ మోసగింపు ఎత్తుగడలకు పాల్పడ్డారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలోనే 'ఇండియా' వేదిక పార్టీలు ఎన్నికల ప్రచారం నిర్వహించవలసి వచ్చింది. మోడీ పచ్చి మతోన్మాద పల్లవికి వ్యతిరేకంగా ప్రతిపక్షం నిరుద్యోగం, ఉద్యోగాలు, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం వంటి అంశాలను ముందుకు తెచ్చింది. హిందూత్వ శక్తుల నుంచి ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రమాదాలపై దృష్టి సారించేలా చేసింది. మొట్టమొదటి సారిగా రాజ్యాంగ రక్షణ అంశం విశాల ప్రజారాశులను మరీ ముఖ్యంగా దళితులను ఆకట్టుకుంది. బిజెపి మెజార్టీ కోల్పోవడంలో ఉత్తర ప్రదేశ్‌లో దానికి తగిలిన ఎదురుదెబ్బ కీలకమైంది. అక్కడున్న 80 స్థానాలలోనూ గతంలో 62 వస్తే ప్రస్తుతం 33 మాత్రమే పొందగలిగింది. హిందూత్వ రాజకీయాలకు ఉత్తర ప్రదేశ్ గుండెకాయ లాంటిది. అయోధ్యలో రామమందిరం హిందూ దురభిమాన ఎజెండాకు ప్రతీకలాటిది. ఇవన్నీ వున్నా బిజెపి ఓట్లు 9 శాతం తగ్గిపోయాయి. నిరుద్యోగ సమస్య మూకుమ్మడి ప్రభావం, ధరల పెరుగుదల, రైతుల అసంతృప్తి, అగ్నివీర్ పథకంపై యువత అసంతృప్తి, పరీక్షా పత్రాల లీకేజి వంటి అంశాలే మతతత్వ సమీకరణను మించిన ప్రభావం చూపించాయి. సమాజ్‌వాది పార్టీ చాకచక్యంగా నడిపిన కుల సమీకరణ రాజకీయాలు ఇందుకు తోడైనాయి. అయోధ్యకు నెలవుగా వున్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించే బిజెపి సభ్యుడు ఓడిపోవడం ఓటరు ఎంత దూరమైనారో కళ్లకు కట్టే కఠోర వాస్తవంగా నిలిచింది.

**ఎగ్జిట్ ప్రహసనం...** ఏడవ చివరి దశ పోలింగ్ ముగిశాక వెల్లువగా వచ్చిన ఎగ్జిట్‌పోల్స్ ఎన్‌డిఎ గొప్ప విజయం సాధించబోతున్నదన్న చిత్రణ ఇచ్చాయి. సగటున చూస్తే బిజెపికి కనీసంగా 367 వస్తాయని చెప్పాయి. ప్రతిపక్షాలను డీలా పడేసి పాలక పార్టీ ఆధిపత్యానికి కొమ్ము కాయడానికి ప్రయోగించిన ఆయధాలే ఇవి. మరింత లోతైన ఉద్దేశం మీడియా కార్పొరేట్ కూటమితో స్టాక్ మార్కెట్‌లో లాభాలు కొల్లగొట్టడం. దీనంతటి వల్ల ముంబాయి స్టాక్ ఎక్స్‌చేంజిలో మదుపరుల పెట్టుబడి 14 లక్షల కోట్లు పెరిగింది.

**ఎ.పి, ఒడిషా పాఠాలు..** పార్లమెంటుతోపాటు శాసనసభ ఎన్నికలు కూడా జరిగిన ఒడిషాలో బిజూ జనతాదళ్, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్‌సిపి ఈ ఎన్నికల్లో అధికారం కోల్పోయాయి. అవి లోక్‌సభ ఎన్నికలలో దెబ్బ తినడమేగాక రాష్ట్ర ప్రభుత్వాలను కూడా పోగొట్టుకున్నాయి. ఒడిషాలోని 21 లోక్‌సభ స్థానాలలో బిజెపి 20 స్థానాలు తెచ్చుకోవడమే గాక శాసనసభలోనూ మెజార్టీ తెచ్చుకుంది. మోడీ ప్రభుత్వంతో జతకట్టే లేదా వత్తాసునిచ్చే ప్రాంతీయ పార్టీలకు ఈ రెండు రాష్ట్రాలూ ఒక గుణపాఠం నేర్పుతున్నాయి. బిజెపిని గట్టిగా వ్యతిరేకించే ప్రాంతీయ పార్టీలు డిఎంకె, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జెడి వంటివే నిలదొక్కుకుని మరింత బలోపేతమైనాయి.

**బాహుబలి బదాబదలు...** నరేంద్ర మోడీ స్వయంగానూ బిజెపి పార్టీగానూ ఎంతో శ్రమించి పెంచిన బాహుబలి ప్రచార చిత్రాన్ని మొత్తంగా ఈ తీర్పు నేలకు దించింది. బిజెపి ఇంత గట్టి దెబ్బ తిందంటే దానికి పూర్తి కారకుడు మోడీనే. దీని వెనక అసలు కుట్రదారు బిజెపినే. ఆ పార్టీ ఎన్నికల ప్రణాళిక కూడా మోడీకే గ్యారంటీ అని నామకరణమైంది. మోడీ చుట్టూ సృష్టించబడిన అజేయత్వం కథలు కకావికలైపోయాయి. ఎన్‌డిఎ మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటుతోనైనా మోడీ, అమిత్‌షాల బరితెగింపు పోకడలకు కళ్లెం పడుతుందని ఆశించాలి. ఎన్‌డిఎకు మూడింట రెండు వంతుల బలమేమీ వుండబోదు. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి అనర్థక పథకాలను తీసుకొచ్చే ఆలోచనలు దీంతో చిన్నాభిన్నమైనట్టే. మూడో దఫా అధికారంలోకి రాగానే ఏక కాలంలో ఎన్నికల వ్యవస్థ తీసుకొస్తామని అమిత్ షా వాగ్దానం చేశారు. దానికోసం అవసరమైన అనేక రాజ్యాంగ సవరణలు తీసుకొస్తామన్న ఆయన మాట ఇక అమలు జరిగేది కాదు.

**'ఇండియా' అనుభవాలు...** ఏమైనా నిరంతరం అప్రమత్తంగా వుండటం ఇప్పటికీ అవసరమే. ఎందుకంటే నిరంకుశ హిందూత్వ లక్షణాలు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కూటమి జన్యుధాతువుల్లోనే వున్నాయి. తమ ఎజెండాను ముందుకు నెట్టడానికి ప్రత్యక్షంగా కాకపోతే రహస్యంగా మార్గాలు నిరంతరం వారు అన్వేషిస్తూనే వుంటారు. ఈ కారణంగానే పార్లమెంటులో, అంతకంటే ముఖ్యంగా సభ వెలుపలా సమైక్య ప్రతిపక్షం పాత్ర కీలకమవుతుంది. 'ఇండియా' వేదిక పార్టీలు ఒక ఉమ్మడి వేదిక ద్వారా సమన్వయాన్ని మెరుగుపర్చుకుని పనిచేయాల్సి వుంటుంది.

'ఇండియా' కలయిక పార్టీల కొద్ది మాసాల అనుభవాన్ని గమనిస్తే ఒక కచ్చితమైన కూటమిగా గాక విశాల వేదికగా వ్యవహరించడం ఉపయుక్తమని తేలింది. వైవిధ్యాలనూ, పరస్పరం పోలి వుండే రాజకీయ కార్యక్రమాలు, విధానాలను వేదిక ఇముడ్చుకునే వీలు కలిగింది. ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్యతత్వానికి కట్టుబాట్లు సూత్రాలుగా పని చేయాలి. నిరంకుశ మతతత్వ ప్రమాదంపై పోరాటం ఎంత మాత్రం ముగియలేదు.

**వామపక్షాలు బలోపేతం కోసం...** 'ఇండియా' వేదిక సాధించిన విజయంలో భాగస్వాములైన సిపిఐఎం, వామపక్షాలు తమ తమ పార్టీల ఎన్నికల ఫలితాలను విమర్శనాత్మకంగా సమీక్షించుకోవాల్సి వుంటుంది. వామపక్షాల సీట్ల సంఖ్యలో స్వల్పమైన పెరుగుదల వచ్చింది. గత సభలో అయిదు సీట్లుండగా ఇప్పుడవి ఎనిమిదికి చేరాయి. సిపిఐఎం 4, సిపిఐ 2, సిపిఐ ఎంఎల్ 2 తెచ్చుకున్నాయి. కేరళలో సిపిఐఎం, ఎల్‌డిఎఫ్‌లు మరిన్ని సీట్లు తెచ్చుకోగలమని భావించగా వచ్చిన ఫలితాలు నిరుత్సాహపరిచేవిగా వున్నాయి. ఇందుకు కారణాలేమిటో ఆత్మ విమర్శనా పూర్వక పరిశీలన జరగాలి. లోపాలను గుర్తించాలి. రానున్న రోజుల్లో వామపక్షం మరింత బలోపేతం కావడం అత్యంత ప్రాధాన్యత గల అంశం. ఎందుకంటే హిందూత్వ కార్పొరేట్ శక్తుల కూటమిపై సమరం మరింత ఉధృతం కావడం అనివార్యం.



# మరో 'స్టాక్' కుంభకోణం!

లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడిన అనంతరం స్టాక్ మార్కెట్ పైకెగసి, వాస్తవ ఫలితాలొచ్చాక అమాంతం పడిపోవడంతో భారతీయ మదుపరులు దాదాపు 31 లక్షల కోట్ల రూపాయలు కోల్పోవడం మరో భారీ స్టాక్ కుంభకోణం. ఇదేదో ఆర్థిక కారణాలతో ఏవో సంస్థలు దివాలా తీయడం లేక స్టాక్ బ్రోకర్ల ఊదరగొట్టే ప్రచారం వల్లనో జరిగిందిగాక సాక్షాత్తూ దేశ ప్రధాని, హోం మంత్రి చేసిన సూచనల మేరకే స్టాక్స్‌లో మదుపు చేసినందువల్ల ఇందులో కేంద్ర ప్రభుత్వ పెద్దల పాత్ర ప్రత్యక్షంగా ఉందన్నది నిర్వివాదాంశం. కాబట్టి ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు జరిపించాలన్న పలువురి డిమాండ్ సమర్థనీయమే! దేశంలో ఇంతకుముందు కూడా కొన్ని స్టాక్ కుంభకోణాలు జరిగాయి కానీ దేశ అత్యున్నత పదవులనలంకరించిన పెద్దల ప్రత్యక్ష ప్రోత్సాహంతో జరిగినవి లేవు. అనేక విషయాల్లో ప్రత్యేకతను చాటుకున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ తమ విశ్వసనీయత కోల్పోవడం కూడా ఒక ముఖ్యమైన అంశం. కుట్ర పూరితంగానే ఎగ్జిట్ పోల్స్ ఇచ్చారన్న విమర్శ అన్ని సంస్థల విషయంలోనూ కరెక్టు కాకపోయినా వాటిని పదేపదే హోరెత్తించిన కార్పొరేట్ మీడియా దుష్ట బుద్ధిని మాత్రం అందరూ అర్థం చేసుకోవడం అవసరం. గుజరాత్ అభివృద్ధి నమూనా అనీ నరేంద్ర మోడీ గొప్ప పరిపాలనాదక్షుడనీ వగైరా ఆకాశానికెత్తిన ప్రచారాలను వారు 2014 ఎన్నికల ముందునుంచీ చేస్తున్నదే! దీనినిబట్టి ప్రజలను వారు ఎంతలా తప్పుదారి పట్టిస్తున్నదీ అవగతం చేసుకోవచ్చు.ఎన్నికల సందర్భంగా ప్రధాని, కేంద్ర హోం మంత్రి, ఆర్థిక మంత్రి స్టాక్ మార్కెట్‌పై వ్యాఖ్యలు చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. స్టాక్ మార్కెట్ అత్యంత వేగంగా పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. హోం మంత్రి మాట్లాడుతూ జూన్ 4న స్టాక్ మార్కెట్ ఎగిసిపడుతుందని, ఈలోగా మీరందరూ అందులో ఇన్వెస్ట్ చేయాలనీ కోరారు. ఆర్థిక మంత్రి కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అసలు ప్రధాని, కేంద్ర మంత్రులు మదుపర్లకు ఎందుకు ఇలా పెట్టుబడులు పెట్టాలని సూచనలు చేశారన్నది పెద్ద ప్రశ్న. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలని సూచించడం వారి పనా? స్టాక్ వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడినందుకు సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన ఒకే మీడియా సంస్థకు వారిద్దరూ ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారన్నది మరో ప్రశ్న. బిజెపికి, బూటకపు ఎగ్జిట్ పోల్స్ నిర్వాహకులకు, అలాగే ఎగ్జిట్ పోల్స్‌కు ఒక రోజు ముందు పెట్టుబడులు పెట్టి, ఐదు కోట్ల మంది భారత రిటైల్ ఇన్వెస్టర్లను పణంగా పెట్టి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించిన విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య గల సంబంధం ఏమిటన్నదీ తేలాలి. కేవలం ఆర్థిక అంశమే అయితే సెబి దర్యాప్తులో వాస్తవాలు తెలియవచ్చు. కాని రాజకీయ నేతల పాత్ర, దేశ విదేశీ ప్రభుత్వ నియంత్రిత వ్యవస్థల ప్రమేయం కలిగిన ఇటువంటి అంశంపై జెపిసి మాత్రమే అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం సాధ్యమవుతుంది.పదేళ్ల క్రితం అధికారానికి వచ్చాక తమ పాలనలో కార్పొరేట్లకు అందునా క్రోనీలకే లబ్ధి చేకూర్చిన మోడీ మూడోసారి అధికారం చేపట్టకముందే దేశ విదేశీ ద్రవ్య బేహారులకు దేశంలోని సాధారణ మదుపరుల సొమ్మును హారతిగా ఇచ్చారు. అయితే, ఇంతకు ముందరి రెండుసార్లు మాదిరిగా కాకుండా ఇప్పుడు బిజెపి సొంత మెజార్టీ కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్– స్టాక్ మార్కెట్ కుంభకోణం పట్ల ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు గొంతెత్తాలి. తద్వారా సామాన్య మదుపరుల బాధ, ఆవేదనలకు ప్రతిస్పందించిన వారవవుతారు. అంతేగాక ఒక ప్రెజర్ గ్రూపుగా కూడా ప్రజలు వారిని గుర్తిస్తారు. ఇది కేవలం ఒక రాజకీయ అంశం లేక పాలనాపరమైనది మాత్రమేగాక ప్రజల కష్టార్జితం కొల్లగొట్టిన ఉదంతం. అందుకనే రాజకీయ పార్టీలు ముఖ్యంగా తెలుగు దేశం, జనతాదళ్ తదితర ఎన్‌డిఎ మద్దతు పార్టీలు ప్రతిస్పందించాలి. ఇదేదో మదుపరుల సమస్యగా మాత్రమేగాక జనం సొమ్ము కార్పొరేట్లు కొల్లగొట్టిన వ్యవహారం కనుక సమాజహితం కోరే శక్తులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. అందుకు ప్రజలందరి మద్దతు అవసరం.



# మ్యారీడ్ బ్యూటీ స్టన్నింగ్ లుక్ వైరల్



దివ్య ఖోస్లా కుమార్ తాజా చిత్రం 'సావి' ప్రస్తుతం థియేటర్లలో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఈ చిత్రం విజయం గురించి చర్చ సాగుతుండగానే.. దివ్య ఖోస్లా కుమార్ ఇన్ స్టాలో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. దివ్య తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ప్రఖ్యాత గ్రాజియా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం దివ్య ఖోస్లా కుమార్ ఇచ్చిన ఫోజులు గుబులు రేపుతున్నాయి. దివ్య ఖోస్లా స్వతహాగానే గట్స్ అండ్ డేరింగ్ గాళ్. దానికి తగ్గట్టుగానే తాజా ఫోటోషూట్ లో స్టైకింగ్ ఫోజులతో కట్టి పడేస్తోంది. దివ్యా సొగసైన శైలిని అందంగా ఎలివేట్ చేయడంలో ఫోటోగ్రఫీ పనితనాన్ని ప్రశంసించి తీరాలి. దివ్య అద్భుతమైన ఫ్లోరల్ ఫ్రాకు ధరించిన స్టిల్.. దానికి పూర్తి భిన్నంగా మరో రెండు రకాల డిజైనర్ దుస్తుల్లోను దివ్య అందంగా కనిపించింది. ఇందులో తూనీగ తరహాలో దివ్య స్పెషల్ లుక్ కూడా ఎంతో ఇంప్రెస్సివ్ గా కనిపిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ శ్రద్ధా నాయక్, హెయిర్‌స్టైలిస్ట్ నికితా మీనన్ దివ్య స్టైలింగ్ కి అదనపు ఎలివేషన్ ఇచ్చారు. తాజా ఫోటోషూట్ నుంచి అందమైన డిజైనర్ ఫోటోలపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి స్నాప్ వెనుక ఉన్న కళాత్మక ప్రయత్నాన్ని అభినందిస్తూ లైక్ లు, వ్యాఖ్యలతో పోస్ట్‌ను నింపారు. అభినయ్ డియో దర్శకత్వం వహించిన 'సావి' చిత్రంలో దివ్యా ఖోస్లా కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. అనిల్ కపూర్, హర్షవర్ధన్ రాణే తదితరులు నటించారు. విశేష్ ఫిల్మ్స్ – టి-సిరీస్ ఫిల్మ్స్ పతాకాలపై ముఖేష్ భట్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విశాల్ మిశ్రా, జావేద్-మోహ్సిన్, పియూష్ శంకర్, అర్కోదీప్ కర్మకర్ ఈ చిత్రానికి స్వరకర్తలు. చిన్మే సలాస్కర్ సినిమాటోగ్రఫీ అందించారు. షాన్ మొహమ్మద్ ఈ చిత్రానికి ఎడిటింగ్ అందిస్తున్నారు. దివ్య ఖోస్లా కుమార్ ప్రముఖ నిర్మాత, టి సిరీస్ అధినేత భూషణ్ కుమార్ సతీమణి అన్న సంగతి తెలిసిందే. పలు తెలుగు చిత్రాల్లోను దివ్య నటించారు.

# రెండేళ్ల ప్రయాణం ఇప్పుడు సెట్ అయిందా?

బాలీవుడ్ లో లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు రాణీ ముఖర్జీ బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. కొంత కాలంగా అమ్మడు ఉమెన్ సెంట్రిక్ చిత్రాలపైనే ప్రత్యేకంగా దృష్టి పెట్టి పనిచేస్తోంది. బాక్సాఫీస్ వద్ద సోలో నాయికగా ఎదుగుతోంది. గతేడాది మార్చిలో రిలీజ్ అయిన %–%ఛటర్జీ వర్సెస్ నార్వే%–% చిత్రంతో మంచి విజయం అందుకుంది. అయితే ఇంతవరకూ మళ్లీ కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించలేదు. సరైన కథలు కుదరకపోవడంతో ఏడాది పాటు విరామంలో ఉంది. ఈ గ్యాప్ లోఎన్నో కథలు వింది. అయితే తుదిగా రెండేళ్ల పాటు తనతో పాటు జర్నీ చేసిన షోనాలీ బోస్ తో కొత్త చిత్రం చేయడానికి రెడీ అవుతుంది. ఈ విషయాన్ని రాణీ ముఖర్జీ అధికారంగా ప్రకటించింది. గత రెండేళ్లగా షోనాలీ తో రాణీ ముఖర్జీ స్టోరీకి సంబం ధించిన చర్చలు జరుగుతున్నాయి. తుదిగా ఇద్దరి మధ్య తాజాగా కథా చర్చలు ముగిసాయి. ఇదొక ఫ్యామిలీ డ్రామా, భావోద్వేగాలకు పెద్ద పీట వేసిన స్టోరీగా చిత్ర వర్గాలు చెబుతున్నాయి. దీంతో సినిమాపై అంచనాలు బాగానే క్రియేట్ అవుతున్నాయి. గతంలో డ్రామా, క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో తనదైన మార్క్ వేసింది. %–%మర్దానీ%–% లాంటి సినిమా మంచి గుర్తింపును తీసుకొచ్చింది. మళ్లీ కొన్నాళ్ల గ్యాప్ అనంతరం ఎమోషన్ కంటెంట్ ని ఎంపిక చేసుకోవడం అమ్మడికి కెరీర్ ప్లస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నా. ఇవన్నీ పూర్తి చేసి సెప్టెంబర్ లో సినిమా ప్రారంభిం చాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జంగ్లీ పిక్చర్స్ నిర్మిస్తుంది. అతి త్వరలోనే ప్రాజెక్ట్ కి సంబంధించి అన్ని వివరాలు అధికారికంగా వెల్లడి కానున్నాయని తెలుస్తోంది. అయితే ఏడాది కాలంగా ఎలాంటి సినిమాలు చేయకుండా రాణీ ముఖర్జీ కథలపైనే ఇంతగా ఫోకస్ చేయడం పై చిన్నపాటి విమర్శలు కూడా తెరపైకి వస్తున్నాయి. సక్సెస్ ల్లో ఉన్నా నెమ్మదిగా సినిమాలు చేయడం, కమర్షియల్ చిత్రాలకు దూరంగా ఉండటం మార్కెట్ పై ప్రభావాన్ని చూపిస్తాయన్న విమర్శలు ఇటీవల మొదలయ్యాయి. మరి వీటికి రాణీ ఎలాంటి ముగింపు ఇస్తుంది? అన్నది చూడాలి.

# అంతం లేని రష్మిక పోరాటం ఇది!

నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక రేంజ్ రెట్టింపు అయిన తరుణం ఇది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి ప్రమోట్ అయింది. అక్కడ నిలదొక్కుకోవడంపై సీరియస్ గా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వ్యక్తిగతంగా తని తాను ప్రమోట్ చేసుకుంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. టాలీవుడ్ ఎలా క్లిక్ అయిందో? అదే విధానాన్ని బాలీవుడ్‌లోనూ అమలు పరుస్తూ నిలదొక్కుకుంటు ంది. కాకపోతే? అక్కడి ట్రెండ్ కి తగ్గట్టు తయారై! తనదైన ప్రత్యేకతని చాటుతుంది.అయితే 'నటిగా పరిశ్రమకి వచ్చిన తర్వాత ఎక్కువ పోరాటం చేయాల్సి వస్తోందా? వచ్చే క్రమంలో పోరాటం చేసారా? అంటే పోరాటం గురించి పెద్ద క్లాసే తీసుకుంది. 'జీవితంలో ఎప్పుడూ ఓ పోరాటం చేస్తూనే ఉండాలి. నటిగా చిత్ర సీమలోకి అడుగు పెట్టడానికి ముందు ఒకరకమైన యుద్ధం చేస్తే వచ్చాక మరో రకమైన యుద్ధం చేయాల్సి ఉంటుంది. పోరాటం అనేది ఒక్కో దశలో ఒక్కోలా ఉంటుంది.నటిగా అడుగు పెట్టాలంటే ముందుగా ఇంట్లో వారితో పోరాటం చేయాలి. నేను ఈ రంగంలో రాణించగలను. ఆ సత్తా నాకుందని వాళ్లని నమ్మించగలగాలి. కెరీర్ ఆరంభంలో నాకు అదొక పెద్ద యుద్ధంలా ఉండేది. కొన్ని సినిమాలు చేసి నటిగా నిరూపించుకున్నాక ఇప్పుడా మరో రకమైన పోరాటం చేయాల్సి వస్తుంది. ఎలాంటి పాత్రలు ఎంచుకోవాలి? ఎలాంటి సినిమాలు చేయాలి? టైమ్ మేనేజ్ మెంట్ ఎలా చేయాలి? ఇలా చాలా వాటిపై యుద్ధం చేయాల్సి ఉంటుంది.జీవితంలో ప్రతీ దశ ఓ పోరాటంగానే సాగుతుంది. ఎవరి స్థాయిలో వారు ప్రతీ ఒక్కరూ పోరాటం చేయాల్సిందే' అని తెలిపింది. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే ప్రస్తుతం పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే అమ్మడు యూనిట్ తో జాయిన్ అయింది. అంతకు ముందు పలు బాలీవుడ్ సినిమాల షూట్ లో బిజీగా గడిపింది. ఇప్పుడా షూట్స్ నుంచి ఫ్రీ అయింది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల పాటు 'పుష్ప-2' లో బిజీ అవుతుంది. బాలీవుడ్ లో 'యానిమల్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ కూడా పూర్తి చేసింది. ఇంకా పలు హిందీ ప్రాజెక్ట్ లు అమ్మడి చేతిలో ఉన్నాయి.



# కంగనను చెంప దెబ్బ కొట్టిన మహిళ.. కారణమిదే!



కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ గురువారం ఢిల్లీకి వెళ్తుండగా చండీగఢ్ విమానాశ్రయంలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)కి చెందిన మహిళా కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టింది. 'ఖలిస్తానీ' వ్యాఖ్యలకు కంగనా రనౌత్‌పై ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. చండీగఢ్ విమానాశ్రయంలో చెంపదెబ్బ ఘటన తర్వాత కంగనా రనౌత్ గొడవకు దిగిన వీడియోలు గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కంగనా రనౌత్‌ను చెంపదెబ్బ కొట్టిన తర్వాత తనను ప్రశ్నించిన కానిస్టేబుల్ రెచ్చిపోయిన మరో వీడియో కూడా వైరల్‌గా మారింది. ఈ ఘటన అనంతరం చెంప దెబ్బ కొట్టిన కుల్విందర్ కౌర్ అనే సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్‌ను సంబంధిత శాఖ సస్పెండ్ చేసింది. %జ×ూఖీ% అధికారుల లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా చండీగఢ్ విమానాశ్రయంలో %జ×ూఖీ% కానిస్టేబుల్‌పై %ఖీ×=% నమోదు అయింది. సీఐఎస్ఎఫ్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. అయితే ఈ చెంప దెబ్బకు కారణమేమిటి? అని ఆరా తీస్తే.. బీజేపీ నాయకురాలు, నటి కంగనా రనౌత్‌ను చెంపదెబ్బ కొట్టిన సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ ఇలా అన్నారు. రూ. 100 కోసం రైతులు అక్కడ కూర్చున్నారని కంగన స్టేట్‌మెంట్ ఇచ్చింది. తాము వెళ్లి అక్కడ కూర్చుంటావా? ఆమె ఈ స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు మా అమ్మ అక్కడ కూర్చుని నిరసన వ్యక్తం చేసింది.. అందుకే కోపంతో కొట్టాను! అని తనలో దాగి ఉన్న ఆవేదనను సదరు కానిస్టేబుల్ బహిర్గతం చేసింది. %ూా% లేటెస్ట్ బజ్ ఏంటంటే.. కంగన %శ% లో పోస్ట్ చేసిన నోట్ లో పంజాబ్‌లో తీవ్రవాదం హింస దిగ్భ్రాంతికరంగా పెరిగింది! అని వ్యాఖ్యానించారు. తాను సురక్షితంగానే ఉన్నానని, అయితే పంజాబ్‌లో పెరుగుతున్న ఉగ్రవాదం గురించి ఆందోళన చెందుతున్నట్లు కంగన పేర్కొంది. ఢిల్లీలో దిగిన తర్వాత ప్రకటన విడుదల చేసిన రనౌత్, ఒక పక్క నుంచి కానిస్టేబుల్ తన వైపు వచ్చిందని చెప్పారు. "నా ముఖం మీద కొట్టి నన్ను దుర్భాషలాడడం ప్రారంభించింది. ఆమె ఎందుకు అలా చేసిందో అడిగాను. రైతుల నిరసనలకు తాను మద్దతు ఇస్తున్నట్లు చెప్పింది" అని కంగన తెలిపింది.



# చావు భయం మార్చేసింది.. నభా నటేశ్ ఎమోషనల్



కన్నడ భామ నభ నటేష్ తెలుగులో అనేక సినిమాల్లో నటించింది. కానీ చెప్పుకోదగ్గ హిట్ అంటే ఒకటి కూడా లేదు. ఆమె నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా హిట్ అయినా సరే ఈమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఉండే ఈ భామ... గత కొంతకాలంగా సోషల్ మీడియాకు దూరమైపోయింది. అయితే ఆమె ఏదో బిజీగా ఉండి ఉంటుంది అని అందరూ అనుకున్నారు. కానీ తాజాగా ఆమె తనకు జరిగిన రోడ్డు ప్రమాదం గురించి సోషల్ మీడియాలో అనౌన్స్ చేయడంతో అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. రోడ్డు ప్రమాదం కారణంగానే తను సినిమాలు చేయడం లేదని చెప్పిన ఆమె సమాధానం గురించి మరోసారి గుర్తు చేసుకుంటూ అప్పుడు చనిపోతానేమో అనే అంతలా భయం వేసిందని చెప్పుకొచ్చింది. తనకు ఈ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకోవడానికి ఏడాది పైగా పట్టిందని ప్రస్తుతానికైతే అంతా బాగానే ఉంది. పూర్తిగా కోలుకున్నాను అని చెప్పుకొచ్చింది. కానీ ప్రమాదం జరిగిన సమయంలో చనిపోతానేమో అనేలా భయం వేసిందని సోషల్ మీడియాలో ప్రమాదం గురించి చాలా రోజులకు ప్రకటించాను. కానీ ఈ ప్రమాదం వల్ల నరకం అనుభవించారంటూ ఆమె కామెంట్లు చేసింది.నా భుజం ఎముక విరిగింది. చాలా సర్జరీలు చేయాల్సి వచ్చింది. దాని వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. కానీ ఇలాంటివి జరిగినప్పుడే మన జీవితంలో నిజంగా మనల్ని ఎవరు ఇష్టపడుతున్నారు అనే విషయం తెలుస్తుందని చెప్పుకొచ్చింది. ప్రమాదం జరిగిన తర్వాత ఇప్పుడు శారీరకంగా అలాగే మానసికంగా కూడా దృఢంగా తయారయ్యానని ఆమె చెప్పుకొచ్చారు. ఇక ఈ రోడ్డు ప్రమాదం కారణంగా ఎన్నో మంచి అవకాశాలు కోల్పోయాను. కానీ దాని గురించి ఎప్పుడు బాధపడలేదని ఎందుకంటే కెరియర్ డబ్బు అనే విషయాల కంటే ఒక మనిషి ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని తన నమ్ముతున్నానని ఆమె పేర్కొన్నారు. ఇక గతంలో సోషల్ మీడియా కూడా ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేదాన్ని కానీ ఇప్పుడు అది లాస్ట్ ప్రిఫరెన్స్ అయిపోయింది అంటూ ఆమె కామెంట్స్ చేసింది.